# బీఆర్‌ఎస్‌లో చేరికలు

◆ సొంతగూటికి చేరుకున్న నెక్కొండ గ్రామస్తులు

జడ్చర్ల, నవంబర్ 20 : జడ్చర్ల మండల పరిధిలోని నెక్కొండ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మూడు రోజు కిందట కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారంతా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో తిరిగి సోమవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆంద్రూస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదే విధంగా నియోజకవర్గంలోని ఊర్కొండ మండలం రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో చర్చించాలని పార్టీలో చేరిన వారికి సూచించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చీకట్లేనని, అభివృద్ధి, సంక్షేమం ఆగిపోతుందన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.


బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# జోరుగా ఎన్నికల ప్రచారం


మహబూబ్‌నగర్‌టౌన్ : 34వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ కోట్ల నర్సింహ


హన్వాడ : కొత్తపేటలో ప్రచారం చేస్తున్న మంత్రి అల్లుడు శరత్‌చంద్రగౌడ్


నవాబ్‌పేటలో ప్రచారం చేస్తున్న నాయకులు


బాలానగర్‌లో ప్రచారం చేస్తున్న జడ్చర్ల న్యాయవాదులు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 20 : జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆయా వార్డుల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. సోమవారం 34వ వార్డు సింహగిరిలో కౌన్సిలర్ కోట్ల నర్సింహ, 18వ వార్డు అరబ్‌గల్లీ ఇమ్రాన్ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేట్టారు. టీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పటేల్‌ప్రవీణ్, కట్టా రవికిషన్‌రెడ్డి, అనంతరెడ్డి, నీరాజవిఠల్‌రెడ్డి, వనజా, నరేందర్, యాదమ్మ, పుష్పావతి, కిశోర్, శ్రీనివాసులు, షేక్‌ఉమర్, మునీర్, నాయకులు పాల్గొన్నారు.

### శ్రీనన్నను గెలిపించాలి

హన్వాడ, నవంబర్ 20 : పదెండ్లలో గ్రామంలో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అల్లుడు డాక్టర్ శరత్‌చంద్రగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కోత్తపేటలో కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేపట్టారు. వీరి వెంట ఎంపీటీసీ అరుణ్, సర్పంచ్ చెన్నమ్మ, నాయకులు డబ్బురాములు, చెన్నయ్య పాల్గొన్నారు.

### నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 20 : మండల కేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌గౌడ్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు ఫాజిల్, రాజేశ్, నర్సింహులు, సంపత్, ప్రకాశ్, గిరి, అంజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఇంటింటికీ లబ్ధి చేకూరుతున్నాయని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని కేతిరెడ్డిపల్లిలో సర్పంచ్ రాంరెడ్డితో ఇంటింటికీ తిరుగుతూ వివిధ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దుతగా జడ్చర్ల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో షాపుల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు విశ్వేశ్వర్, యాదిరెడ్డి, జంగయ్య, అశోక్‌కుమార్, పురుషోత్తంరావు, పాండుకుమార్, శ్రీశైలం, పాల్గొన్నారు.

### ఊర్కొండలో..

ఊర్కొండ, నవంబర్ 20 : మండల కేంద్రంతోపాటు ఊర్కొండపేట, జకినాలపల్లి, బొమ్మరాజుపల్లి, రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి, ఇప్పపహాడ్, మాదారం, గుడిగానిపల్లి, జగబోయిన్‌పల్లి, రాచాలపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్‌గుప్తా, నాయకులు జంగయ్య, రమేశ్, సర్పంచులు అనితనాగోజి, లక్ష్మమ్మ, అంజయ్య, రాజయ్య, ఆంజనేయులు, వీరారెడ్డి, గిరినాయక్ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సోమవారం మండల కేంద్రంతోపాటు గుండ్లపోట్లపల్లి, బీబీనగర్‌తండా, సింగమగూడతండా, నాన్‌చెరువుతండా, కల్లేపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ అందించే ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, నవంబర్ 20 : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం చిల్వేర్, కంచనపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను ఇంటింటికీ పంచుతూ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జైపాల్‌రెడ్డి, రఫీ, శేఖర్‌రెడ్డి, బాలు, వీరేశ్, రాజమల్లయ్య, ఆంజనేయులు, మల్లేశ్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఎమ్మెల్యే కూతురు ప్రచారం


ఎమ్మెల్యే కుతూరు స్ఫూర్తి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

జడ్చర్ల, నవంబర్ 20 : అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని పాతబజార్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తన తండ్రి లక్ష్మారెడ్డికి, కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మూడు రోజుల కిందట కాంగ్రెస్ పార్టీలో చేరిన 20 మంది బీఆర్‌ఎస్ నాయకులు తిరిగి సోమవారం స్ఫూర్తి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన భవననిర్మాణ కార్మికులు సోమవారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 150మంది భవననిర్మాణ కార్మికులు పార్టీలో చేరారు. వారికి చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి గులాబి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళాగోపాల్, మాజీ వైస్ ఎంపీపీ రాములు , శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మిడ్జిల్, నవంబర్ 20 : ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకట్‌సాగర్, బీఆర్‌ఎసీవీ తాలూకా ఇన్‌చార్జి భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకుల మండల యూత్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు ప్రతిఒక్కరూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి పట్టం కట్టాలన్నారు. గ్రామాల్లో విస్తృతంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను, పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యం, సుకుమార్, వరుణ్‌రాజు, చంద్రశేఖర్, భాస్కర్, మల్లేశ్, కేశవ్, ప్రేమ్‌కుమార్, పరశురాములు, ప్రశాంత్, నరేశ్ పాల్గొన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అకర్షితులై బాలానగర్ మండలం ఏడుగుట్టలతండాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఎంపీటీసీ అభిమన్యురెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువకప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు మద్దతుగా ఉండాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కలిసికట్టుగా పని చేయాలని కోరారు.

### మహ్మదాబాద్‌లో..


బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

మహ్మదాబాద్, నవంబర్ 20 : మండలంలోని చిన్నాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లోకి చేరారు. బీఆర్‌ఎస్ నాయకులు మహేశ్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఒంగూరు చెన్నయ్య, తిరుపతయ్య, కేశవులు, మల్లేశ్, పంతులు చెన్నయ్య, వెంకటేశ్‌లతోపాటు 20 మంది కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరా రు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఈశరయ్య గౌడ్, నాయకులు పెంట్యానాయక్, భిక్షపతి, వెంకటేశ్, గోపాల్‌రెడ్డి ఖాసీం ఉన్నారు.

# దళితుల కాలనీలో ఒక్క ఇల్లైనా కట్టించారా ?

◆ తన గ్రామాన్ని పట్టించుకోని వారు నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తారు..?

◆ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డి

జడ్చర్ల, నవంబర్ 20 : తన సొంతగ్రామాన్ని అభివృద్ధి చేయలేని అనిరుద్‌రెడ్డి ఎమ్మెల్యే అయితే జడ్చర్ల నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం జడ్చర్లలోని చంద్రా గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుద్‌రెడ్డి వారి గ్రామం రంగారెడ్డిగూడలో వారి తాత, తల్లి, అన్న సర్పంచులుగా ఉండికూడా గ్రామాన్ని అభివృద్ధి చేయలేకపోయారని, గ్రామంలోని దళితులకు ఒక్క ఇళ్లయినా కట్టించారా.. అని అన్నారు. అనిరుద్‌రెడ్డి అన్న సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారని కాని ఏ ఒక్కటికూడా చేయలేదని విమర్శించారు. 1988లో తాను సర్పంచుగా ఉన్న సమయంలో దళితులకు గుడివేయిస్తే తనపై కేసులు పెట్టించారన్నారు. తాను దళితుల కోసం 5ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఇచ్చామని దీంతో అక్కడ ఇప్పుడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వంద ఇండ్లు నిర్మించారని రమేశ్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా సువర్ణ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయిస్తే వారు దానికి మూసివేసేలా చేశారన్నారు. వారు డబ్బులకోసమే పనిచేస్తారని, అభివృద్ధి కోసం కాదన్నారు. ఎక్కడైతే లాభం జరుగుతుందో దానినే చేస్తారని, ప్రజలకు ఏమిచేయరన్నారు. ఒక వార్డు సభ్యుడు, సర్పంచ్, ఎంపీటీసీకి పోటీచేయని వ్యక్తి ఏకంగా ఎమ్మెల్యేకు పోటీ చేయడం విడ్డూరంగా ఉందని, అనుభవంలేని వారికి ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని కోరారు. అనుభవం, గుణగణాలు చూసి ఓట్లు వేయాలని, బీఆర్‌ఎస్ అభ్యర్థికి ఓట్లు వేస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనుభవం లేని వారికి ఓట్లు వేయరాదని బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి ఓట్లు వేసి కారుగుర్తును గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర సంగీతనాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దానిశ్, మాజీ చైర్మన్ మురళి, ఎంఐఎం నాయకులు యాసర్, నర్సింహులు, దేవా, ధృవ పాల్గొన్నారు.